క్రికెట్ క్రీడాకారిణి ధృతి కేసరికి సత్కారం



ధృతి కేసరిని సత్కరిస్తున్న జాహ్నవి విద్యాసంస్థల చైర్మన్ ఎ.పరమేశ్వర్

కాచిగూడ: మలేషియాలో జరిగిన ఐసీసీ (అండర్ –19) ఉమెన్స్ టీ 20 వరల్డ్ కప్ –2025 టోర్నమెంట్‌లో ఛాంపియన్ షిప్ గెలిచిన భారత జట్టులోని జాహ్నవి కళాశాల విద్యార్థిని, క్రికెట్ క్రీడాకారిణి ధృతి కేసరిని కళాశాల చైర్మన్ పరమేశ్వర్, వైస్ చైర్మన్ ఎ.లక్ష్మీ ఆదివారం ఘనంగా సత్కరించారు. నారాయణగూడ లోని జాహ్నవి విద్యాసంస్థల ఆధ్వర్యంలో రాంకోఠి షాలిమార్ ఫంక్షన్స్ హాల్‌లో జరిగిన వార్షికోత్సవ వేడుకలకు పరమేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడా, సాంస్కృతిక రంగాల్లో రాణించాలని సూచించారు.

28 నుంచి వైఎంసీఏ సమ్మర్ క్యాంప్

కాచిగూడ: వైఎంసీఏ గ్రేటర్ హైదరాబాద్ నారాయణగూడ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఈ నెల 28 నుంచి మే 31 వరకు 44వ వైఎంసీఏ వార్షిక సమ్మర్ క్యాంప్ –2025 నిర్వహిస్తున్నట్లు వైఎంసీఏ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ప్రిస్టీలీ గైస్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. బాల బాలికలకు బాస్కెట్‌బాల్, వాలీబాల్, లాన్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్, షటిల్ బ్యాడ్మింటన్, చెస్, వెస్ట్రన్ డాన్స్, యమగుచ్చి కరాటే, కిక్ బాక్సింగ్, జిమ్నాస్టిక్స్, స్కేటింగ్ తదితర విభాగాల్లో శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. ఆసక్తిగల విద్యార్థులు నారాయణగూడలోని వైఎంసీఏలో పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు. వివరాలకు సెల్: 7032660614 సంప్రదించాలన్నారు.

ఆకట్టుకున్న సంగీత కచేరీ



నల్లకుంట: శ్రీరామ నవమిని పురస్కరించుకుని కృషినగర్ శ్రీ విష్ణు సహస్రనామ క్షేత్రంలో ఆదివారం సంగీత కచేరి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వీణా విద్వాంసురాలు మల్లాది శాంతమూర్తి వీణపై త్యాగరాజ కీర్తనలతో అలరించారు. అనంతరం పోపూరి శ్రీనివాస శర్మ, యశస్వి వాసుకి ఆలపించిన త్యాగరాజ స్వామి కీర్తనలు ఆకట్టుకున్నాయి. మృదంగంపై మల్లాది రఘురాం వాద్య సహకారం అందించారు. క్షేత్రం ప్రతినిధులు సంగీత కళాకారులను శాలువాతో సత్కరించారు.

కరాటే విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం



కాచిగూడ: సామురాయ్ ప్రొఫెషనల్ కరాటే ఆధ్వర్యంలో ఆదివారం నారాయణగూడలో జరిగిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు కలర్ బెల్ట్స్, సర్టిఫికెట్స్‌ను కరాటే మాస్టర్ షిహాన్ సిద్ధార్థ్ షా, చీఫ్ ఎగ్జామినర్ మాస్టర్ బి.నాగరాజు, టెక్నికల్ ఎగ్జామినర్ డి.సురేంద్ర అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఓయూ ఎగ్జామినేషన్ బ్రాంచ్ సూపరిటెండెంట్ బన్సీలాల్ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు కరాటే నేర్చుకోవాలని సూచించారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ మనోజ్‌రెడ్డి

ముషీరాబాద్: ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు జీవన శైలిని మార్చుకోవాలని భోలక్‌పూర్ ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మనోజ్‌రెడ్డి అన్నారు. ఆదివారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని యూపీహెచ్‌సీలో మహిళలకు ప్రత్యేక వైద్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య సమస్యలు లేని జీవితాన్ని గడపాలన్నారు. ప్రతి రోజు వ్యాయామం, ఆరోగ్య కరమైన భోజనం, తగినంత నిద్ర, ఒత్తిడిని తగ్గించుకోవాలని సూచించారు. ముఖ్యంగా మద్యం, ధూమపానానికి దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కల్యాణం.. కమనీయం

లోకాభిరాముడి కల్యాణం.. ప్రతి ఇంటా వేడుకే. వేద పండితుల మంత్రోచ్ఛారణ.. బాజా భజంత్రీలు.. వాడవాడలా సంబరాలు హోరెత్తాయి. శ్రీరామనవమిని పురస్కరించుకుని ఆదివారం సీతారాముల కల్యాణం ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల పరిధిలో ఘనంగా జరిగింది. దేవాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. నీలమేఘశ్యాముడి దివ్య రూపాన్ని చూసి భక్తులు తరించారు.

–ముషీరాబాద్/ అంబర్‌పేట జోన్ బృందం



శివం మందిరంలో..



కవాడిగూడ బండ మైసమ్మ దేవాలయంలో..



అడ్వొకేట్స్ కాలనీ బాలత్రిపుర సుందరీ దేవి ఆలయంలో..



వేడుకల్లో పాల్గొన్న భక్తులు.



సాయిబాబా మందిరంలో..



సంజయ్‌గాంధీ నగర్ బస్తీలో



బర్కత్‌పురలో..



నారాయణగూడలో.



నారాయణగూడలో అన్నదానం చేస్తున్న దృశ్యం



కాచిగూడ తుల్జాభవన్‌లో శ్రీసీతారాముల కల్యాణం



అంబర్‌పేటలో సీతారాముల కల్యాణ వేడుకల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



బురుజుగల్లీలో ఆంజనేయస్వామి ఆలయంలో..



అంబర్‌పేట మహంకాళి ఆలయం నుంచి తలంబ్రాలు, పట్టు వస్త్రాలు తీసుకువెళ్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు



రంగానగర్‌లో..



రంగానగర్ ఫస్ట్ వెంచర్‌లో..



మహాత్మానగర్‌లో ..



ముషీరాబాద్‌లో..



న్యూరామాలయంలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న పండితులు



భోలక్‌పూర్ దేవుని తోటలోని భవాని శంకర ఆలయ ప్రాంగణంలో..



భోలక్‌పూర్‌లోని సంజీవ హనుమాన్ దేవాలయంలో..



బాపూజీనగర్‌లో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న ఎంపీ అనిల్‌కుమార్ తదితరులు



నల్లకుంట పాత రామాలయంలో సీతారాములను దర్శించుకున్న ఎమ్మెల్యే కాలేరు



దోమల గూడ హనుమాన్ దేవాలయంలో పూజల్లో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్

తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే



బాపూజీనగర్‌లో బీజేపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్

ముషీరాబాద్: దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ప్రధాని నరేంద్రమోదీపై విశ్వాసంతో ప్రజలు బీజేపీని అఖండ మెజార్టీతో గెలిపిస్తున్నారని ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు కంచి ముదిరాజ్ ఆధ్వర్యంలో బాపూజీనగర్‌లో నిర్వహించిన బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఇటీవల హరియాణా, ఢిల్లీ, మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడానికి మోదీ అవినీతి రహిత పాలనే కారణమన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అండగా ఉంటూ బీజేపీ సిద్ధాంతాలు, నరేంద్రమోదీ ఆశయాలకు అనుగుణంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్, నాయకులు భరత్‌గౌడ్, కంచిముదిరాజ్, అనిల్‌కుమార్, కుషాల్‌గౌడ్, అజయ్‌గుప్తా, నరేష్‌కుమార్, జమాల్‌పురి నందు, వాసు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భోలక్‌పూర్ డివిజన్‌లో...

పేదల సంక్షేమమే బీజేపీ ధ్యేయం అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్.విశ్వం అన్నారు. భోలక్‌పూర్ డివిజన్ బీజేపీ కమిటీ అధ్యక్షుడు రాజశేఖర్ ఆధ్వర్యంలో డివిజన్‌లోని శివాలయం చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన బీజేపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ బీజేపీ రాష్ట్రంలో బలమైన శక్తిగా మారిందని, రాబోయే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు సదానంద్‌ముదిరాజ్, నందగిరి నర్సింహ్మ, నూనె సత్యనారాయణ, మహేష్‌కుమార్, నిత్యానంద్, నాగేందర్, రాజేష్, బాలరాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్ డివిజన్ పార్టీ కార్యాలయం వద్ద....

ముషీరాబాద్ డివిజన్ బీజేపీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన బీజేపీ జెండాను డివిజన్ కార్పొరేటర్ సుప్రియా ఆవిష్కరించారు. అనంతరం ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కంచిముదిరాజ్, అనిల్‌కుమార్, కనకయ్య, రాజు, బిజ్జి రవి, కృష్ణచారి, వాసు, బాలు తదితరులు పాల్గొన్నారు.

మోదీ పాలనలోనే దేశ పురోగతి

చిక్కడపల్లి: ప్రధాని నరేంద్ర మోదీ సమగ్ర దేశాభివృద్ధికి కృషి చేస్తున్నారని రాజ్యసభ సభ్యుడు డాక్టర్.కె. లక్ష్మణ్ అన్నారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ 45వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అశోక్ నగర్‌లో పార్టీ జెండాను ఆయన కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ 1980లో స్థాపించిన పార్టీ ఆశయాలు సిద్ధాంతాలకు అనుగుణంగా మోదీ పనిచేస్తున్నారన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్ రద్దు, వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు ఆమోదం తదితర ప్రతిష్టాత్మక నిర్ణయాలతో ముందుకు సాగుతున్నారు. కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు గుండగోని భారత్‌గౌడ్, జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్, అసెంబ్లీ కన్వీనర్ రమేష్‌రామ్, నేతలు నవీన్‌కుమార్, సురేష్, రత్నసాయిచంద్, శ్రీకాంత్, దామోదర్, ఉమేష్, సత్తిరెడ్డి, ప్రకాష్‌యాదవ్, మహమూద్, శ్రీనివాస్, నర్సింహ, సాయికుమార్, లక్ష్మణ్ యాదవ్, యాదగిరి, నీరజ్, సత్యేంగర్, డిడి రాజు తదితరులు పాల్గొన్నారు.

పూలే ఎక్సలెన్సీ అవార్డుకు ఆర్.కృష్ణయ్య ఎంపిక

కాచిగూడ: మహాత్మ జ్యోతిరావు పూలే ఎక్సలెన్సీ అవార్డు –2025కు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యను ఎంపిక చేసినట్లు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్, ప్రధానకార్యదర్శి ప్రొఫెసర్ మహ్మద్ అక్తర్ అలీ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. పూలే జయంతి సందర్భంగా ఈనెల 11న విద్యానగర్ బీసీ భవన్‌లో జరిగే కార్యక్రమంలో ఆర్.కృష్ణయ్యకు అవార్డును అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు.

శ్రీరాముడు అందరికీ ఆదర్శనీయుడు



గాయనీ గాయకులతో జస్టిస్ నాగమారుతీ శర్మ

చిక్కడపల్లి: శ్రీరాముడు విశ్వమంతటికీ ఆదర్శప్రాయుడని విశ్రాంత న్యాయమూర్తి నాగమారుతీ శర్మ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో శ్రీరామ నీ నామమెంతో రుచిరా శీర్షికతో నిర్వహించిన భక్తి సంగీత విభావరి ప్రేక్షకులను ఆకట్టుకుంది, గాయనీ గాయకులు భక్తి గీతాలను శ్రవణానందంగా ఆలపించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంపాదించిన సొమ్మును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో లక్ష్మీరమ, రాజ్యలక్ష్మి, వీఆర్‌కే ఫణి, నిషిజా రమ, మద్దాలి రఘురాం తదితరులు పాల్గొన్నారు.



శోభాయాత్రలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తదితరులు

'శోభా'యమానం



శోభాయాత్రలో భజన చేస్తూ వెళుతున్న కావ్య కిషన్‌రెడ్డి

అంబర్‌పేట: శ్రీ సీతారాముల శోభాయాత్ర ఘనంగా జరిగింది. ఆదివారం శ్రీ రామనవమిని పురస్కరించుకుని అంబర్‌పేట శ్రీరామనవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన శోభాయాత్రను స్థానిక మున్సిపల్ గ్రౌండ్‌లో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక నేతలు గౌతం రావు, కార్పొరేటర్లలతో ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అంబర్‌పేట నుంచి తిలక్‌నగర్, బర్కత్‌పుర, కాచిగూడల మీదుగా రాంకోఠిలోని హనుమాన్ వ్యాయమశాల వరకు శోభ యాత్ర కొనసాగింది.

ఉచిత వైద్యశిబిరం

పద్మారావునగర్: ఉచిత వైద్య శిబిరాలు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు దోహదపడుతాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ కె. బన్సీలాల్ అధ్వర్యంలో ఆదివారం పద్మారావునగర్‌లో వైద్య శిబిరం నిర్వహించారు. నీలోఫర్ ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి, మాజీ పోలీసు అధికారి రవికుమార్, సుప్రీంకోర్టు అడ్వకేట్ అజయ్‌కుమార్, ప్రముఖ కామిడీయెన్ మోహన్, అడ్వకేట్ భీమ్‌రావు తదితరులు మాట్లాడారు. మంచి ఆహారపు అలవాట్లు, నిత్యం వ్యాయామం, యోగా వంటివి ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతాయన్నారు. ఈ సందర్భంగా సుమారు 250 మందికి ఉచితంగా బీఎండీ పరీక్షలు నిర్వహించారు.

'ప్రజాస్వామ్యం, లౌకికవాదాన్ని కాపాడాలి'

హిమాయత్‌నగర్: ప్రజాస్వామ్యం, లౌకికవాదం పరిరక్షణలో సీపీఐ శ్రేణులు ముందుండాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈటి.నరసింహ సూచించారు. హిమాయత్‌నగర్‌లోని ఏఐటీయూసీ భవన్‌లో హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండీ.సలీం అధ్యక్షతన సీపీఐ హైదరాబాద్ జిల్లా విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది. ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మోదీ ప్రభుత్వం మత ప్రాతిపదికన దేశ ప్రజలను విభజించేందుకు కుట్రలను పన్నుతుందని తీవ్రంగా ప్రతిఘటించాలన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు హైదరాబాద్ లో బస్తీలు, కాలనీల్లో త్వరలో పాదయాత్రలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో యాదగిరి, బి.స్టాలిన్, ఎం.నరసింహ పాల్గొన్నారు.